



నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

సోమవారం 27 అక్టోబర్ 2025 - పేజీలు 8


# మొంథా తుపాను హెచ్చరిక...!





**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** మొంథా తుఫానుకు జిల్లా వ్యాప్తంగా కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఓ ప్రకట విడుదల చేశారు. కంట్రోల్ రూమ్ నెంబర్లను పత్రికా ముఖంగా ప్రజలకు అందుబాటులో ఉంచారు.



గుంటూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం: 0863-2234014
గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్: 0863-2345103
తెనాలి సబ్ కలెక్టర్ ఆఫీస్ 9866671291
గుంటూరు ఆర్డీవో ఆఫీస్: 0863-2240679
మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్: 08645-295192
పొన్నూరు మునిసిపాలిటీ : 08643-247737
తెనాలి మున్సిపాలిటీ : 1800-425 6468
గుంటూరు (తూర్పు) మండలం: 7993955719
గుంటూరు (పశ్చిమ) మండలం: 9849904016
మేడికొండూరు మండలం: 9949098615
పెదకాకాని మండలం : 9949098617
పెదనందిపాడు మండల: 9949098619
ఫిరంగిపురం మండలం : 9949098620
ప్రత్తిపాడు మండలం : 9949098621
తాడికొండ మండలం : 9949098624
తుళ్లూరు మండలం : 9849904017
వట్టిచెరుకూరు మండలం : 9989991004
తెనాలి మండలం: 9849904023
కొల్లిపర మండలం : 9949098512
పొన్నూరు మండలం : 9849904021
చేబ్రోలు మండలం : 9381573381
కాకుమాను మండలం : 9949098631
మంగళగిరి మండలం : 9949098614
తాడేపల్లి మండలం : 7032929342
దుగ్గిరాల మండలం : 7032929351

**తెనాలి, మేజర్ న్యూస్ :** మొందా తుఫాను నేపథ్యంలో తెనాలి డివిజన్‌లో అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. తుఫాను నేపథ్యంలో తెనాలి సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించాల్సిన గ్రీవెన్స్ రద్దు చేశారు. సోమవారం నుండి మూడు రోజుల పాటు పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. తుఫాను నేపథ్యంలో డివిజన్ లోని ఆయా మండలాల్లో పరిస్థితిని పర్యవేక్షించేందుకు సబ్ కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సబ్ కలెక్టర్ సంజనా సింహ కోరారు. తుపాను హెచ్చరిక నేపథ్యంలో మున్సిపల్ కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమం రద్దు చేసినట్లు కమీషనర్ అప్పల నాయుడు తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ నెల 30 వ తేదీ వరకు కంట్రోల్ రూమ్ అందుబాటులో ఉంటుందన్నారు.

## మూడు రోజులు జిల్లావ్యాప్తంగా విద్యా సంస్థలకుసెలవులు

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** తుఫాన్ దృష్ట్యా విద్యా సంస్థలకు 27, 28, 29 తేదీల్లో - మూడు రోజులు విద్యా సంస్థలు - అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, కళాశాలకు సెలవులను జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ప్రకటించారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. తల్లిదండ్రులు చిన్నారులను బయటకు వదలరాదని కోరారు. ప్రజలు తుఫాను దృష్ట్యా ఇంటి వద్దనే ఉండాలని పిలుపునిచ్చారు. తుఫానుకు పూర్తి అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. తుఫానుకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలు తెలియజేయవచ్చని, అలాగే సమాచారాన్ని తెలుసుకోవచ్చని పేర్కొన్నారు.

## సోమవారం పీజిఆర్ఎస్ రద్దు

సోమవారం పీజిఆర్ఎస్‌ను రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. తుఫాన్ దృష్ట్యా ప్రజలు వ్యయ ప్రయాసలతో పీజిఆర్ఎస్‌కు రావద్దని కోరారు.


## తుఫానును ఎదుర్కొనేందుకు అధికారులు అందుబాటులో ఉండాలి

**దుగ్గిరాల, మేజర్‌న్యూస్:** దుగ్గిరాల తాసిల్దార్ కార్యాలయంలో ఆదివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. తుఫాన్ నేపథ్యంలో మండల అధికారులతో మండల ప్రత్యేక అధికారి మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ టి .నర్సింహారెడ్డి సమావేశాన్ని నిర్వహించారు .అనంతరం ప్రభుత్వ బాలికల వసతిగృహాన్ని సందర్శించి వసతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా. నరసింహారెడ్డి మాట్లాడుతూ తుఫాన్ నేపథ్యంలో మండల అధికారులతో అత్యవసర సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం

వివరాలు 2లో...

## మొదటి కార్తీక సోమవారానికి

# విశిష్టమైన ప్రాముఖ్యత



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** కార్తీక మాసం అనేది శివకేశవులను పూజించడానికి అత్యంత పవిత్రమైన నెల. ఇందులో సోమవారం రోజు శివుడికి ప్రీతికరమైనది. ఈ రెండూ కలవడంతో కార్తీక సోమవారం మరింత ప్రత్యేకతను సంతరించుకుంది.

మొదటి కార్తీక సోమవారం విశిష్టత మరియు ఆచారాలు:

- శివుడి అనుగ్రహం: సోమవారం పరమశివుడికి ఇష్టమైన రోజు. కార్తీక మాసంలో వచ్చే సోమవారాల్లో శివుడిని భక్తి శ్రద్ధలతో పూజిస్తే ఆయన అనుగ్రహం త్వరగా లభిస్తుందని, జీవితంలోని కష్టాలు తొలగిపోతాయని విశ్వసిస్తారు.
- ఉపవాసం (వ్రతం): ఈ రోజు ఉపవాసం ఆచరించడం చాలా ముఖ్యం. పగటిపూట ఉపవాసం ఉండి, సాయంకాలం శివాభిషేకం లేదా పూజ చేసి, రాత్రి నక్షత్ర దర్శనం చేసుకున్న తర్వాత భోజనం చేస్తారు. ఈ వ్రతాన్ని ఆచరించేవారికి కైలాస ప్రవేశం లభిస్తుందని పురాణాలు చెబుతున్నాయి.
- దీపారాధన: కార్తీక సోమవారం నాడు శివాలయంలో లేదా ఇంట్లో దీపారాధన చేయడం చాలా శ్రేయస్కరం. దీపం వెలిగించడం వలన గత జన్మల పాపాలు కూడా తొలగిపోతాయని నమ్మకం. గోవు నెయ్యి లేదా నువ్వుల నూనెతో దీపం పెట్టడం విశేష ఫలితాలను ఇస్తుంది.
- నదీ స్నానం, దీప దానం: తెల్లవారుజామున నదీ స్నానం ఆచరించడం, దీప దానం (దీపాలను దానం చేయడం) ఆచరించడం వలన అధిక పుణ్యం లభిస్తుందని పండితులు చెబుతారు.

వివరాలు 2లో...

## వరల్డ్ హార్ట్ డే, బ్రెయిన్ స్ట్రోక్ డే సందర్భంగా

# మెగా వైద్య శిబిరం

**గుంటూరు, మేజర్‌న్యూస్:** వరల్డ్ హార్ట్ డే, బ్రెయిన్ స్ట్రోక్ డే సందర్భంగా వినుకొండ నియోజకవర్గం, బొల్లాపల్లి మండల కేంద్రంలో ఆదివారం శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో, ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ జివి ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అవగాహన ర్యాలీలో

వివరాలు 2లో...



# మొంథా తుపాను హెచ్చరిక..!



మొదటి పేజీ తరువాయి

జరిగిందన్నారు. మండలంలో తుఫాను ప్రభావితం ప్రాంతాలు ఉండడంతో ముందస్తుగా అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు .అధికారులందరూ గ్రామస్థాయిలో తుఫాన్ తాకిడిని ఎదుర్కొనేందుకు అందుబాటులో ఉండాలన్నారు. మండల పరిషత్ తాసిల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి 24 గంటలపాటు అధికారులు అందుబాటులో ఉండటం జరుగుతుందన్నారు .మూడు రోజులు పాటు మండలంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. మండల గ్రామాల్లో ఏదైనా విపత్తు జరిగినట్లయితే అధికారులకు తక్షణమే సమాచారం అందించాలన్నారు. కొన్ని గ్రామాలలో అవసరం మేరకు నాలుగు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి తరలించడం జరుగుతుందన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి ఎటువంటి ప్రాణ, ఆస్తి, పశు , నష్టం జరగకుండా చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లా పరిపాలన అధికారి ఆదేశాల మేరకు ఎటువంటి నష్టం జరగకుండా అధికారులందరూ సమన్వయంతో పని చేయడం జరుగుతుందన్నారు .తుఫాన్ నేపథ్యంలో మూడు రోజులు పాటు ప్రభుత్వ పాఠశాలలకు ప్రైవేటు పాఠశాలకు సెలవు ప్రకటించడం జరిగిందన్నారు .ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఐ.సునీత, ఎంపీడీవో ఏ. శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీవో కేజే నెహ్రూ, ఎంఈఓ కాజా లక్ష్మీనారాయణ, ఎంఈఓ ఆర్ .విజయబాబు ,డ్వాక్రా ఏపీఎం సురేష్ బాబు, మండల ఏఈలు, పంచాయితీ కార్యదర్శి కే .వివేకానంద ,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## రానున్న మూడు రోజులూ జిల్లాను ముంచెత్తనున్న మొంథా తుఫాన్

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** మొంథా తుఫాన్ దృష్ట్యా రానున్న మూడు రోజులు అవసరమైతేనే ప్రజలు బయటికి రావాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా విజ్ఞప్తి చేశారు. మూడు రోజులకు అవసరమైన ఆహార సామగ్రిని ఇళ్లలో సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ఆదివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మీడియాతో కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 27, 28, 29 తేదీల్లో జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంతో సహా డివిజన్, మండల కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేశామని చెప్పారు. గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో 12 లోతట్టు ప్రాంతాలను గుర్తించామని వారికి అవసరమైతే తక్షణం పునరావాస కేంద్రాలకు తరలించుటకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. అన్ని శాఖలను పూర్తి అప్రమత్త చేశామని చెప్పారు. తాగు నీరుకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. తుఫాను అనంతరం పారిశుధ్యం, వైద్య సేవలు కూడా సిద్ధం చేశామని తెలిపారు. నగర పాలక సంస్థ పరిధిలో పీకల వాగు వలన ఇబ్బందులు లేకుండా ఉండుటకు తగిన మోటార్లు ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు.



## తుఫాను హెచ్చరికలతో అప్రమత్తంగా ఉండాలి

**తెనాలి, మేజర్ న్యూస్:** తుఫాను హెచ్చరికల నేపథ్యంలో మున్సిపల్ కమీషనర్ అప్పల నాయుడు ఆదివారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. జెంఎంజే కళాశాల ప్రాంతం, ఉడాకాలనీ, చెంచుపేట, చినరావూరుడొంక, చంద్రబాబునాయుడు కాలనీ, సుల్తానాబాద్, గురవయ్య కాలనీ తదితర ప్రాంతాలో అధికారులతో కలిసి పర్యటించారు. ఆయా ప్రాంతాల్లో ప్రధాన కాల్వలను పరిశీలించారు. అక్కడక్కడ పేరుకుపోయిన వ్యర్థాలను వెంటనే తొలగించేలా చర్యలు తీసుకున్నారు. మున్సిపల్ ప్రజారోగ్య శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. భారీ వర్షాలు కురిస్తే కాల్వల్లో నీరు పారుదలకు అడ్డంకులు లేకుండా చూడాలని సూచించారు. మున్సిపల్ అధికారులకు ఆయన పలు సూచనలు, సలహాలు అందించారు. ఆయన వెంట అసిస్టెంట్ కమీషనర్ మొవ్వ ఏసుబాబు, మున్సిపల్ ఇంజనీర్ శ్రీకాంత్, డిఈలు, ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు ఉన్నారు.



## మొంథా తుఫాన్ వల్ల ఎటువంటి ప్రాణ, ఆస్తి, పశువుల ప్రాణ నష్టం జరగరాదు

### జిల్లా అధికారుల సమీక్షలో కలెక్టర్, ప్రత్యేక అధికారి ఆర్.పి.సిసోడియా

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** మొంథా తుఫాన్ దృష్ట్యా జిల్లా యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా ఉండాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, జిల్లా, ప్రాంతీయ ప్రత్యేక అధికారి ఆర్.పి.సిసోడియా అన్నారు. జిల్లా పరిస్థితులపై సమీక్షించుటకు ఆదివారం గుంటూరు విచ్చేసిన ప్రత్యేక అధికారి కంట్రోల్ రూమ్ కార్యకలాపాలను తనిఖీ చేశారు. అనంతరం జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమీక్షించారు. తీవ్ర తుఫానుగా పరిణామం చెందుతున్న తరుణంలో పూర్తి అప్రమత్తంగా ఉండాలని, ఆహార నిలువలు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. శిథిలావస్థలో ఉన్న భవనాలలో ఎవరు ఉండరాదని అన్నారు. బలహీనంగా ఉన్న గోడలు, పూరి గుడిసెలు వంటి వాటిని దృష్టిలో పెట్టుకోవాలన్నారు. బలహీనంగా ఉన్న చెట్లు, పడిపోవడానికి అవకాశం ఉన్న చెట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. విద్యుత్ రంపాలు (పవర్ సాస్) సిద్ధంగా పెట్టుకుని చెట్లు పడితే తక్షణం తొలగించుటకు సిద్ధంగా ఉండాలని సూచించారు. గండి పడుటకు అవకాశం ఉన్న ప్రదేశాలను గుర్తించి వెంటనే గండి పూడ్చుటకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రమాదకరంగా ఉన్న కాజ్ వేలు వద్ద రెవిన్యూ, పోలీస్ ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. తాగు నీరు ఎక్కడా కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యుత్ అంతరాయం కలిగితే తాగు నీటిని పంపింగ్ చేయుటకు జనరేటర్లు సిద్ధం చేయాలని సూచించారు. తాగు నీటి అంతరాయం ఉండరాదని చెప్పారు. విద్యుత్ స్తంభాలు కూలిపోయిన వెంటనే పునరుద్ధరణ చేయుటకు అధికారులు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. కాలువల్లో పూడికలు లేకుండా చూడాలని ఆదేశించారు. ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం, పశువుల ప్రాణ నష్టం జరగరాదని చెప్పారు. అవసరమైతే పునరావాస కేంద్రాలకు తరలించుటకు వాహనాలు సిద్ధంగా ఉండాలని, వాటికి ఇంధనం అవసరమైతే బ్యాంకులను అనుసంధానం చేయాలని తెలిపారు. వృద్ధులు, పిల్లలకు ఉంటారని వారికి పాలు, బిస్కెట్లు వంటివి సిద్ధంగా ఉంచాలని చెప్పారు. మొబైల్ టవర్లు నిరంతరం పనిచేయాలని, మొబైల్ ఆపరేటర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు మొబైల్ ఫోన్ లలో అందుబాటులో ఉండాలని అన్నారు. రైతులకు స్పష్టమైన అవగాహన కల్పించాలని పొలంలో ఉన్న పంటలు ఎటువంటి నష్టానికి గురి కాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. మొంథా తుఫాను ప్రభావం గత తుఫాన్లు కంటే ఎక్కువగా ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ నిపుణులు హెచ్చరిస్తున్న నేపథ్యంలో అధికారులు రానున్న



నాలుగు రోజులు సహాయక సన్నద్ధత చర్యలపై పూర్తిస్థాయిలో నిమగ్నమై ఉండాలని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మాట్లాడుతూ ప్రతి మండలానికి ప్రత్యేక అధికారులను నియమించామన్నారు. పునరావాస కేంద్రాలను గుర్తించి సిద్ధంగా ఉంచామన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంతో సహా డివిజన్, మండల కేంద్రాల్లో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేశామని తెలిపారు. ఎటువంటి పరిస్థితులను అయినా ఎదుర్కొనడానికి జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. గుంటూరు నగర పాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు మాట్లాడుతూ మురుగు నీరు కాలువలు పూడికలు తీయటం జరిగిందని చెప్పారు. పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు కె.వి.వి సత్యనారాయణ మాట్లాడుతూ మందులు, దానా సిద్ధంగా ఉందని, రైతులకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. జిల్లా అధికారులు శాఖల వారీగా చేపడుతున్న చర్యలను వివరించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజా వలి తదితరులు పాల్గొన్నారు.

# వరల్డ్ హార్ట్ డే, బ్రెయిన్ స్ట్రోక్ డే సందర్భంగా మెగా వైద్య శిబిరం



మొదటి పేజీ తరువాయి

పాల్గొన్న జివి, గుండె మరియు మెదడు ఆరోగ్యం పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు రమేష్ హాస్పటల్ వారు ముందుకు రావడం ఆనందంగా ఉందని ప్రస్తుత పరిస్థితిలో ఇటువంటి శిబిరాలు ఏర్పాటు చేయటం ఎంతైనా అవసరం అని తెలిపారు. అనంతరం, ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ శిబిరంలో ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ వైద్య నిపుణుల బృందం ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన సలహాలు, మందులు అందించారు. చీఫ్ విప్ మాట్లాడుతూ, ప్రజలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, జీవనశైలి మార్పుల ద్వారా గుండె జబ్బులు,బ్రెయిన్ స్ట్రోక్ వంటి వాటిని నివారించవచ్చని తెలిపారు. ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు వైద్య బృందం, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

పూజా విధానం: శివలింగానికి అభిషేకం చేయడం, బిల్వ దళాలతో (మారేడు ఆకులతో) పూజించడం వలన మనోభీష్టాలు నెరవేరుతాయని విశ్వాసం. 'ఓం నమఃశివాయ' అనే పంచాక్షరి మంత్రాన్ని పఠించడం మంచిది.

- ముత్తైదువులకు: ముత్తైదువులు (పెళ్ళైన స్త్రీలు) ఈ రోజున శివుడిని భక్తితో కొలిస్తే మాంగల్య భాగ్యం, సుమంగళిత్వం కలుగుతాయని విశ్వసిస్తారు.
- మొదటి కార్తీక సోమవారం నుంచే కార్తీక మాస వ్రతాన్ని ఆరంభించడం లేదా మరింత నిష్ఠతో ఆచరించడం జరుగుతుంది. ఈ రోజు చేసే స్నాన, దాన, జప, వ్రతాలు విశేష ఫలితాలను ఇస్తాయని ఆధ్యాత్మిక గ్రంథాలు చెబుతున్నాయి.

# నవంబర్ 7 నుండి 9 వరకు 'వివిఐటియు బాలోత్సవ్'



**గుంటూరు, విద్య మేజర్ న్యూస్:** ప్రసిద్ధిగాంచిన ప్రపంచ తెలుగు బాలల పండుగ వివిఐటియు బాలోత్సవ్ 2025 వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నలాజికల్ యూనివర్శిటీ ప్రాంగణం నందు నవంబర్ 7 నుండి 9 వరకు మూడు రోజులపాటు వేడుకలు నిర్వహించనున్నట్లు వివిఐటియు ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్ తెలిపారు. బాలోత్సవ్ సాంస్కృతిక ఉత్సవాలకు సంబంధించిన ప్రచార ప్రతులను ఆయన విడుదల చేసారు. ఈ కార్యక్రమములో వివిఐటియు రిజిస్ట్రార్ డా. వై. మల్లికార్జునరెడ్డి, వివిఐటియు డిప్యూటి రిజిస్ట్రార్ డా. పవన్ కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భముగా వివిఐటియు ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లాడుతూ, విద్యార్థులలోని సృజనాత్మకత నైపుణ్యాలను వెలికితీసేందుకు వివిఐటియు బాలోత్సవ్ ఒక మంచి వేదికని, ఇది వివిఐటియు నిర్వహించే 7 వ బాలోత్సవ్ అని, విద్యార్థులలోని ఒత్తిడిని దూరం చేసి ఉత్తేజాన్ని, ఉత్సాహాన్ని కలగచేయటానికి బాలోత్సవ్ దోహదపడుతుందని అన్నారు. 2017 నుండి నిర్వహిస్తున్న వివిఐటియు బాలోత్సవ్ నందు పాల్గొను విద్యార్థుల సంఖ్య ప్రతిసంవత్సరం రెట్టింపు అవుతున్న సంగతి విదితమే, గత బాలోత్సవంలో రోజు పదివేల మంది బాలబాలికలతో వేడుకలు నిర్వహించామని ఈ సంవత్సరం అంతకన్నా అధికంగా విద్యార్థులు పాల్గొనవచ్చని తెలిపారు. ఈ బాలోత్సవ్ ద్వారా తెలుగు సంస్కృతి, సాంప్రదాయం, విశిష్టత, ప్రాముఖ్యతను ముందు తరాలకు తెలియపరచవచ్చని అన్నారు. వివిఐటియు రిజిస్ట్రార్ డా? వై. మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులలో పోటీతత్వం, నైపుణ్యం పెంపొందించేందుకు వివిఐటియు బాలోత్సవ్ కృషి చేస్తున్నదని, విద్యార్థులకు సాంస్కృతిక అంశాలతోపాటు, సాంకేతిక అంశాలలో కూడా బాలోత్సవ్ పోటీలు నిర్వహిస్తున్నదని తెలిపారు. కళాశాలకు చెందిన ఎన్.ఎస్.ఎస్. ఎన్.సి.సి, శాక్ విద్యార్థులు బాలోత్సవ్ పాల్గొని చిన్నారులకు సహకారం అందిస్తారని తెలిపారు. వివిఐటియు బాలోత్సవ్ విద్యార్థి సంధానకర్త టి.నవ్య మాట్లాడుతూ మూడు రోజులపాటు 20 అంశాలు 60 విభాగాలుగా ఈ పోటీలు నిర్వహించనున్నామని, ప్రతి విభాగములోను ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు మరియు రెండు ప్రత్యేక బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. ఈ వేడుకలలో వక్తృతం, తెలుగు పద్యం, తెలుగులోనే మాట్లాడుదాం. శాస్త్రీయ, జానపద నృత్యం, సంగీతం వంటి సాంస్కృతిక అంశాలలో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుండి ఈ వేడుకలకు విచ్చేయువారికి ఉచిత వసతి మరియు భోజన సౌకర్యము కల్పించనున్నట్లు తెలిపారు. రిజిస్ట్రేషన్ కొరకు %ఙఙ.ఝశ్రీశీఖఙ.ఱఅ% వెబ్సైట్ నుండి డౌన్లోడ్ చేసుకున్న ఎంట్రీ ఫారాలను పూర్తిచేసి పోస్టు ద్వారా పంపవచ్చు లేదా వెబ్సైట్లో లోని గూగుల్ ఫారంను పూర్తిచేసి సబ్మిట్ బటన్ నొక్కటం ద్వారా అప్లోడ్ చేయవచ్చని తెలిపారు. పూర్తి వివరాలకు బాలోత్సవ్ సంధానకర్త నందిరాజు శివరామకృష్ణను 7386225336 నెంబర్ ద్వారా సంప్రదించవచ్చని పేర్కొన్నారు.



## మొంథా తుఫాన్ ఎదుర్కొనేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉండాలి

జిల్లా అధికారులకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి మరియు జిల్లా ఇంచార్జి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశం

విద్యుత్, తాగునీటి సరఫరాకు అంతరాయం లేకండా చూడాలి

పరిస్థితి అంచనా వేసి తీర ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలి

తుఫాన్ ప్రభావం ఎప్పటికప్పుడు అంచనా వేయాలని సూచన

మన్యం జిల్లా పార్వతీపురం : మొంథా తుఫాన్ జిల్లాపై తీవ్ర ప్రభావం చూపించే అవకాశం ఉండటంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. ఈ నెల 27, 28, 29 తేదీల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు, తీవ్రమైన గాలులు వీస్తాయని వాతావరణ శాఖ జారీ చేసిన హెచ్చరికల నేపథ్యంలో ఆదివారం జిల్లా కలెక్టర్, ఎస్పీలతో, ఇతర శాఖల అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. వాయుగుండం 28వ తేదీ ఉదయం నాటికి తీవ్రమైన తుఫానుగా మారుతుందని, ఈ సమయంలో ఎక్కడా ఎటువంటి ప్రాణ-ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసేలా సమాచార వ్యవస్థలు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయివరకు తుఫాన్ ప్రభావంపై సమాచారం వేగంగా చేరవేసి, నష్ట నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ఇప్పటికే తీర ప్రాంతాలకు చేరుకొని జిల్లాల్లోని తుఫాన్ ప్రభావాన్ని పర్యవేక్షణ చేసి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. రిజర్వాయర్లు, ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో నీటిమట్టాలను నిరంతరం పర్యవేక్షించి అందుకు అనుగుణంగా కార్యాచరణ అమలు చేయాలని స్పష్టం చేశారు. ప్రతీ శాఖ, ప్రతీ విభాగం సమన్వయంతో పనిచేయాలని అధికారులను నిర్దేశించారు. చెరువులు, కాలువ గట్లు కోతకు గురైతే తక్షణం మరమ్మతులు చేసేలా సిద్ధంగా ఉండాలన్నారు. చెట్లు కూలిపోయినా, కొమ్మలు విరిగిపడినా వాటిని తొలగించడానికి అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, నీటి సరఫరా విభాగం అధికారులు ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు.

# పంటల రక్షణకు రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలి

ఏవో కిషోర్

**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** రాబోయే మంద తుఫాన్ వల్ల ప్రతి మిర్చి రైతులు యాజమాన్య పద్ధతులు పాటించి తమ పంటలను కాపాడుకోవాలని గుంటూరు రూరల్ మండల వ్యవసాయ అధికారి బుల్లా కిషోర్ రైతులకు విజ్ఞప్తి చేశారు. అధిక వర్షముల వలన వరి మరియు ప్రత్తి పొలములు అధిక ముంపునకు గురి అయితే రైతులు తీసుకొనవలసిన చర్యలు వివరించినారు. వరి పైరు పొట్ట దశలో నీటి ముంపునకు గురి అయితే ముందుగా ముంపు నీటిని వీలైనంత త్వరగా బయటకు పంపికోవాలి. వాలిపోయిన వరి పైరును నాలుగు ఐదు దుబ్బులు కలిపి కట్టి పైరు నిలబెట్టవలెను. ఈ విధముగా చేసిన వరి పైరుకు పాముపొడ తెగులు ఆశించే అవకాశము ఎక్కువగా వుంది. దీని నివారణకు ప్రాపికొనాజోల్ ఎకరాకు 200 మి. వీ లేదా వాలిడామైసిన్ ఎకరాకు 480 మి. లీ లేదా హెక్సాకొనొజోల్ ఎకరాకు 400మి. లీ దుబ్బులు తడిచేలా పిచికారి చేయవలెను. పైరులో సుడిదోమ ఆశించే అవకాశం ఎక్కువ. దోమ ఉధృతి ఎక్కువగా ఉంటే ఇథోఫెన్ ప్రాక్స్ ఎకరాకు 300 మి. లీ లేదా ఎసిఫేటు 320 గ్రాములు లేదా పైమెట్రోజిన్ ఎకరాకు 120 మి. లీ లేదా బిప్రోఫ్యూజిన్ 320 మి. లీ ఎకరాకు లేదా థయోమిథాక్సిమ్ ఎకరాకు 60 గ్రాములు, మోనోక్రోటోపాస్ 440 మి. లీ పిచికారి చేసుకొనవలెను. పొలమును అడపాదడపా ఆర బెట్టవలెను. ఆలస్యముగా నాటిన పంటలో వర్షపు నీరు సాధారణ రకములలో ఐదు రోజులు వరదను తట్టుకునే రకములలో 7-10 రోజులు నీరు నిలిచినట్లయితే నీటిని తీసివేసి పంట పునరుద్ధరణ కొరకు ఎకరాకు యూరియా 20 కేజీలు మ్యూరెట్ ఆఫ్ పొటాష్ 20 కేజీ ఎకరాకు బూస్టర్ మోతాదుగా వేయవలెను.

**ప్రత్తి పంటలో తీసుకోవలసిన జాగ్రత్తలు:**

పైరులో నిలిచిన నీటిని తొలగించి, ఎకరానికి 25-30 కిలోల యూరియా మరియు 10-15 కిలోల మ్యూరేట్ ఆఫ్ పోటాష్ అదనంగా వేయాలి.. వాతావరణం అనుకులించిన వెంటనే పలుమార్లు అంతరకృషి చేయాలి. పూత, పిందె, కాయరాలుట నివారణకు నాప్తలిన్ అసిటిక్ యాసిడ్1 మి.లీ./ 4.5 లీటర్ల నీటికి చొప్పున కలుపుకొని ఒకటి లేదా రెండు సార్లు 10-15 రోజుల వ్యవధిలో పిచికారీ చేసుకోవాలి. మెగ్నీషియం లోపం వలన ఆకులు ఎర్రబారి ఎండిపోయి రాలిపోతాయి. నివారణకు మెగ్నీషియం సల్ఫేట్ లీటరు నీటికి 10.గ్రా. చొప్పున కలిపి 7 నుంచి 10 రోజుల వ్యవధిలో పైరుపై పిచికారీ చేయాలి. ప్రత్తిలో కాయకుళ్ళు తెగులు మరియు అకుమచ్చ తెగుళ్ళను నివారించడానికి 3 గ్రా. కాపర్ ఆక్సీ క్లోరైడ్ ను లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయాలని వివరించారు.

# రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వడ్డెరలకు ప్రాధాన్యం

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



**గోరంట్ల/శ్రీసత్యసాయి :** పార్టీ, నామినేటెడ్ పదవులతో పాటు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వడ్డెర సామాజిక వర్గీయులకు అధిక ప్రాధాన్యమివ్వనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. గోరంట్ల మండలం కేంద్రంలో ఏర్పాటు చేసిన వడ్డే ఓబన్న విగ్రహాన్ని మంత్రి సవిత ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ, బీసీలకు టీడీపీతోనేఆర్, రాజకీయ, ఆర్థిక, సామాజిక ప్రాధాన్యం లభిస్తోందన్నారు. ఆనాడు అన్న ఎన్టీఆర్, నేడు సీఎం చంద్రబాబునాయుడు బీసీలకు వెన్నుదన్నుగా నిలుస్తున్నారన్నారు. బీసీల మనోభావాలకు గౌరవమిస్తూ, విశ్వకర్మ జయంతి, వాల్మీకి జయంతి, కనకదాస జయంతిని అధికారికంగా నిర్వహించిన ఘనత సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వానిదేనన్నారు. రేనాటి యోధుడు, అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్య దాష్టీకాలను ఎదిరించి మొట్టమొదటి స్వాతంత్ర్య పోరాటానికి నాంది పలికిన వడ్డే ఓబన్న జయంతిని కూడా అధికారికంగా నిర్వహించిన ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు. . ఈ క్రమంలో బీసీల అభ్యున్నతికి ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో అత్యధికంగా లబ్ధి పొందేది బీసీలేనన్నారు. పెనుకొండలో కూటమి అభ్యర్థిగా తన విజయంలో వడ్డెర సామాజిక వర్గీయులు కీలక భూమిక పోషించారని కొనియాడారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో వడ్డెరలకు ప్రాధాన్యం

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వడ్డెర సామాజిక వర్గీయులకు అధిక ప్రాధాన్యమివ్వనున్నామని మంత్రి సవిత తెలిపారు. ఇటీవల ప్రకటించిన నామినేటెడ్ పదవుల్లోనూ వడ్డెర నాయకులకు కీలక బాధ్యతలు అప్పగించామన్నారు. వడ్డెరలకు క్వారీ కేటాయింపుల్లో 15 శాతం రిజర్వేషన్లతో పాటు సీనరేజ్ ఫీజులో 50 శాతం రాయితీ కూడా అందిస్తామన్నారు. వడ్డెరలను ఎస్టీలో చేర్చే అంశం సీఎం చంద్రబాబునాయుడు దృష్టిలో ఉందన్నారు. వడ్డెరలను అన్ని విధాలా అభివృద్ధి చెందేలా సీఎం చంద్రబాబు నాయుడు కృతనిశ్చయంతో ఉన్నారని మంత్రి సవిత వెల్లడించారు.



## విద్యతోనే ముందంజ

వడ్డెరలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలంటే విద్య తప్పనిసరి అని మంత్రి సవిత వెల్లడించారు. వడ్డెరలు తమ బిడ్డలను ఉన్నత విద్య చదివేలా ప్రోత్సహించాలన్నారు. వడ్డెర సామాజిక వర్గీయుల వినతి మేరకు తన తండ్రి పేరు మీద ఉన్న ఎస్ఆర్ఆర్ ట్రస్టు ద్వారా సొంత నిధులతో గోరంట్ల మండల కేంద్రంలో వడ్డె ఓబన్న విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లె ఈశ్వరరావు, టీడీపీ జిల్లా అధ్యక్షులు అంజనప్ప, బీజేపీ జిల్లా అధ్యక్షులు శేఖర్ సాహు, టీడీపీ సీనియర్ నాయకులు దేవళ్ల మురళి, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో వడ్డెర సామాజిక వర్గీయులు తదితరులు పాల్గొన్నారు.

# కాకాని శివాలయంలో కార్తీకమాస సందడి





**పెదకాకాని మేజర్ న్యూస్:** కార్తీకమాసము మొదటి ఆదివారము పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానములో వేకువజామున నుండే భక్తులు యజ్ఞాలబావి వద్ద కార్తీక పుణ్య స్నానములు ఆచరించి భక్తి శ్రద్ధలతో ఆలయ ప్రాంగములో ప్రదక్షణలు చేసి కార్తీకమాస దీపారాధనలు చేసుకున్నారు. శ్రీ మల్లేశ్వరస్వామి వారికి ప్రత్యేక అభిషేకములు జరిపించుకున్నారు. భక్తులకు ఏ విధమ్మైన అసౌకర్యములు కలుగకుండ ఆలయ ఉపకమీషనరు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. క్యూ ల్కైనులు ద్వారా భక్తులకు స్వామి వారి దర్శనము తర్విితగతిన అయ్యే విధముగా క్యూల్కైనులు నడిపారు. కార్తీకమాస మొదటి ఆదివారము భక్తుల రాకతో ఆలయములో కార్తీకమాస సందండి నెలకొంది. ఆలయ శానిటేషన్ విషయమ్కై ఎప్పటికప్పుడు ప్రత్యేక శ్రద్ధ వహించారు. ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ నిత్య అన్నప్రసాదమును ప్రారంభించి భక్తులకు స్వయముగా వడించారు. అన్నప్రసాదము భక్తులు అధిక సంఖ్యలో స్వీకరించినారు. క్యూల్కైనులలో భక్తులకు ఉచితముగా పాలు, మజ్జిగ, త్రాగునీరు దేవస్థానము వారు అందించినారు. చిలకలూరిపేట వాస్తవ్యులు హైకోర్టు న్యాయవాది వరికూటి సూర్య కిరణ్‌కుమార్ దంపతులు నిత్య అన్నప్రసాదమునకు రూ.50,116/-లు సమర్పించినట్లు ఆలయ ఉపకమీషనరు తెలిపారు. ఆలయ ప్రాంగణములో భక్తులు పొంగళ్ళను శ్రీ స్వామి వారికి నివేదించుకొన్నారు. ప్రభలతో ఆలయ ప్రాంగణములో మేళతాళములతో ప్రదక్షణలు చేసి మ్రొక్కుబడులు తీర్చుకున్నారు. కార్తీకమాస సాయం సంధ్య వేళ అర్చకస్వాములు ప్రత్యేక పూజలు అనంతరము కార్తీక ఆకాశ దీపమును ఏర్పాటు చేసినారు. పోలీసు, ఫైర్, వ్కైద్య, పంచాయితీ తదితర శాఖలు సేవలు అందించారు. పెదకాకాని పోలీసు స్టేషన్ హౌస్ ఆఫీసరు నారాయణస్వామి శాంతి భద్రతలను స్వయముగా పర్యవేక్షించి ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఆదివారము వివిధ సేవా రుసుములు, అన్నదాన విరాళములు, ప్రసాద విక్రయము ద్వారా రూ.7,50,000/-లు ఆదాయము వచ్చినదని ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు. ఆదివారము శ్రీ స్వామి వారిని దర్శించుకున్న వారిలో విజయనగరం జిల్లా లా అండ్ ఆర్డర్ యస్.పి., వివిధశాఖల అధికారులు తదితరులు ఉన్నారు. కార్తీకమాస పర్వదినముల నందు పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి క్షేత్రమునకు విచ్చేసి శ్రీ స్వామి వారిని అత్యంత భక్తి శ్రద్ధలతో దర్శించుకొని ఆలయ ప్రాంగణములో కార్తీకమాస దీపారాధనలు చేసుకొని స్వామికి అభిషేకములు జరిపించుకొనవలసినదిగా దేవస్థాన ఉపకమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి గోగినేని లీలాకుమార్ భక్తులకు విజ్ఞప్తి చేసినారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో పూజా కార్యక్రమాలు



**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం మండలం మొర్జంపాడు గ్రామాల్లోని వేంచేసి ఉన్న లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో కార్తీక మాస ఆదివారాన్ని పురస్కరించుకొని స్వామివారికి ప్రత్యేక పూలతో బంగారు వెండి ఆభరణాలతో సుందరంగా అలంకరించి భక్తుల దర్శనార్థం ఉంచారు. ఆలయ ప్రాంగణంలో మహిళా భక్తులు అమ్మవారికి పొంగళ్ళు వండి నైవేద్యంగా సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు ప్రతి శనివారం దేవస్థాన ప్రాంగణంలో ప్రత్యేక భజన కార్యక్రమాలతో పాటు భక్తులకు ఉచిత ప్రసాదాలు అందజేస్తారు. సంతానం లేని వారికి ప్రతి శనివారం ఈ దేవస్థానంలో నిద్ర చేసి తదుపరి ఆదివారము రోజు అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకొని వారి మొక్కలు తీర్చుకుంటారు. ఎంతోమందికి సంతాన ప్రాప్తి కల్పించిన లక్ష్మీనరసింహస్వామి వారికి పలనాడు ప్రాంతంలోనే మంచి పేరు గడించిన లక్ష్మీనరసింహస్వామిగా గుర్తింపు ఉంది ఆలయ పూజారి రామా నాయక్ ఆధ్వర్యంలో దేవస్థాన ప్రాంగణంలో భజన కార్యక్రమాలతో పాటు భక్తులకు ఉచిత ప్రసాదాలు అందజేశారు.

### సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్.గవాయి మీద

# దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**పెదకూరపాడు మేజర్ న్యూస్:** భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్.గవాయి మీద దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి, అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలని,ఈ దాడి వెనుక ఉన్న శక్తులను, వ్యక్తులను గుర్తించి వారిని కఠినంగా శిక్షించాలని, భవిష్యత్తులో ఇలాంటి చర్యలు పునారావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాలని, మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నవంబరు 1 వ తేదీన ఛలో హైదరాబాద్ కార్యక్రమం జయప్రదం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యం.ఇ.ఎఫ్.జాతీయ నాయకులు దాసరి నాగయ్య మాస్టారు,ఎం.ఎస్.పి.జిల్లా కోశాధికారి కంచర్ల జాన్ బాబు మాదిగ,ఎం.ఎస్.పి.నియోజకవర్గ అధ్యక్షులు వేమవరపు జీవన్ మాదిగ అన్ని మండలాల నాయకులు వెం.అచ్చయ్య,కృపారావు,కిరణ్, కార్యకర్తలు దయాకర్, నాగరాజు, అశోక్, బాబురావు, శ్రీను, రాజు, సురేష్ పాల్గొన్నారు.




# అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దు




**విజయనగరం:** మొంథా తుఫానును ఎదుర్కొనడానికి జిల్లా యంత్రాంగం సర్వసన్నద్ధంగా ఉందని కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి చెప్పారు. ఆయన ఆదివారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తుఫాను కంట్రోల్‌రూమ్‌ను పరిశీలించారు. తుఫాను జాగ్రత్తలపై వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ తుఫానును ఎదుర్కొనడానికి జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యలను వివరించారు. మొంథా తుఫాను సోమవారం సాయంత్రం తరువాత తీరం దాటే అవకాశం ఉందన్నారు. ప్రస్తుత వాతావరణ శాఖ అంచనాల ప్రకారం కళింగపట్నం–మచిలీపట్టణం మధ్య కాకినాడ సమీపంలో తుఫాను తీరం దాటే అవకాశం ఉందని తెలిపారు. రేపటినుంచి జిల్లాలో భారీ వర్షాలు, ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని చెప్పారు. ఒక్కోసారి వాతావరణం ప్రశాంతంగా ఉన్నప్పటికీ, అకస్మాత్తుగా భారీ వర్షాలు, ఈదురుగాలులు వచ్చే అవకాశం ఉందని చెప్పారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని సూచించారు. అధికారులు ఇచ్చే సూచనలు పాటించి, యంత్రాంగానికి సహకరించాలని కోరారు. తుఫానును ఎదుర్కొనడానికి జిల్లా యంత్రాంగం సర్వసన్నద్ధంగా ఉందని చెప్పారు. ప్రాణ ఆస్తి నష్టాలు సంభవించకుండా అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నామని తెలిపారు. పశువులను, పెంపుడు జంతువులను బయటకు విడిచిపెట్టవద్దని సూచించారు. 27 నుంచి 29 వరకు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు సెలవు ప్రకటించినట్లు తెలిపారు. నదులు, గెడ్డలు, నీటిప్రవాహాల్లోకి దిగవద్దని కోరారు. వంతెనలు, కాజ్‌వేలపై నీరు ప్రవహిస్తున్నప్పుడు వాటిపైనుంచి వెళ్లేందుకు ప్రయత్నించవద్దని సూచించారు. జిల్లా, డివిజన్, మండల, మున్సిపల్ స్థాయిల్లో కంట్రోల్ రూములను ఏర్పాటు చేశామన్నారు. సచివాలయాల్లో కూడా సిబ్బందిని అందుబాటులో ఉంచామని చెప్పారు. చెట్లు కూలినా, రహదారులు దెబ్బతిన్నా వాటిని వెంటవెంటనే పునరుద్దరించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. చెరువులకు గండి పడకుండా చర్యలు తీసుకున్నామన్నారు. లోతట్టు ప్రాంతాలను అప్రమత్తం చేశామని, తాటాకు ఇళ్లు, పురిపాకల్లో ఉన్నవారిని రేపు సురక్షిత ప్రాంతాలకు తరలిస్తామని చెప్పారు. మందులు, ఆహార పదార్థాలతో పునరావాస కేంద్రాలను సిద్ధం చేశామని చెప్పారు. వీలైనంతవరకు పంట నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లకుండా హెచ్చరికలు జారీ చేశామని, ఇప్పటికే మత్స్యకారులంతా ఒడ్డుకు చేరుకున్నారన్న సమాచారం వచ్చిందని కలెక్టర్ వివరించారు. 23, 24 బంగాళాఖాతంలో తీవ్రవాయుగుండం 24 గంటల్లో తుపానుగా బలపడనున్న నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తం, విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయంలోని కంట్రోల్ రూమ్ నుంచి పర్యవేక్షించిన హోంమంత్రి వంగలపూడి అనిత తుపాను ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా



ఉంది. కోస్తా తీరం వెంబడి జిల్లాల్లో రేపు, ఎల్లుండి అతిభారీ వర్షాలు. బలమైన ఈదురు గాలులు వీస్తాయి, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ముఖ్యమంత్రి గారి ఆదేశాల ప్రకారం మంత్రులు, సెక్రటరీలు, ఐఏఎస్ లు, కలెక్టర్లు, జిల్లాల యంత్రాంగం తుపానుపై హోంమంత్రి వంగలపూడి అనిత ఫోకస్. ఇప్పటికే మంత్రులు వారీగా శాఖలపై క్షేత్రస్థాయి అధికారుల వరకు స్పష్టమైన ఆదేశాలు. కమ్యూనికేషన్ వ్యవస్థ దెబ్బతిన్న వినియోగించేందుకు శాటిలైట్ జిల్లాలకు ఫోన్లు. ప్రబావం చూపే జిల్లాల్లో ఇప్పటికే ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ బృందాలు. అవసరమైతే రంగంలోకి మరిన్ని బృందాలు సిద్ధం. హోంమంత్రి వంగలపూడి అనిత. అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠినమైన చర్యలు, జిల్లా కలెక్టర్లకు హోం మంత్రి అనిత ప్రత్యేక సూచనలు జారీ. నదులు, సముద్ర తీరాల్లో అన్ని బోటింగ్ కార్యకలాపాలు వెంటనే నిలిపివేయాలి బీచ్‌లకు పర్యాటకుల ప్రవేశం నిషేధించాలి.

# ఓ ఉద్యోగి నీకు భద్రత ఏది..!?



■ అటకెక్కిన ఆరోగ్య భద్రత భీమా పథకం ■ లబోదిబోమంటున్న అన్ని శాఖల ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు
■ సందిగ్ధంలో పోలీస్ శాఖ ఉద్యోగులు, సిబ్బంది ■ భద్రత ఇన్సూరెన్స్ కోసం ఆగని జీతాల కోత
■ ఆరోగ్యం పాడైపోతే అంతే సంగతి ■ వైద్య సేవలకు సొంత డబ్బు ఖర్చు పెట్టుకోవాల్సిన దుస్థితి
■ ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి, హెూంమంత్రి పైనే ఆశలు

**గుంటూరు క్రైమ్, మేజర్ న్యూస్:** ఎంతో కష్టపడి ఉద్యోగం తెచ్చుకున్నారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న వారికి నమ్మకంగా పనిచేస్తున్నారు. ప్రతి నెల ప్రభుత్వం చెల్లించే జీతం లో ఆరోగ్య భద్రత భీమా కొరకు కోత విధిస్తున్న భరించారు. అయితే అన్నీ ఉన్నా అల్లుడు నోట్లో శని అన్నట్లుగా ఆ ఉద్యోగుల జీతంలో కోత విధించిన ఆ సొమ్ము వారికి ఆరోగ్య అవసరాల నిమిత్తం ఉపయోగపడకపోవడంతో ప్రస్తుతం వారి పరిస్థితి ముందు నోయి వెనక గొయ్యి అన్నట్లుగా ప్రభుత్వాన్ని గట్టిగా అడగలేక మౌనం గానే మళ్లీ వారి సొంత డబ్బునే ఖర్చు పెట్టుకుంటున్న పరిస్థితి ఆంధ్రప్రదేశ్ ఉద్యోగుల్లో నెలకొంది. ఆ వివరాలు ఒకసారి పరిశీలిస్తే... ఒకరు కాదు ఇద్దరు కాదు వందలు కాదు వేల మంది ఉద్యోగులు ఆరోగ్య భద్రత భీమా అందక తల్లడిల్లుతున్నారు . పంటి సమస్య మొదలు కాలేయం సమస్య వరకు అయ్యే ఆరోగ్య ఖర్చులను గతంలో ప్రభుత్వాలే ఉద్యోగుల తరపున భరించేవి. అయితే ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ఏం జరుగుతుందో ఏమో తెలియదు కానీ ఉద్యోగులకు ఏ ఆరోగ్య సమస్య వచ్చినా ఏ




ఆసుపత్రికి వెళ్లిన ఉద్యోగుల భద్రత ఇన్సూరెన్స్ చెల్లుబాటు కావడం లేదని, ఏదైనా ఆరోగ్యశ్రీ ఉంటే తెచ్చుకోండనీ సంబంధిత ఆసుపత్రుల యాజమాన్యం తెగేసి చెప్పేస్తున్నారు. చెప్పుకుంటూ పోతే ఎందరో ఉద్యోగులు తల్ల డిల్లుతున్న ఆవేదనను మేజర్ న్యూస్ అటు ప్రభుత్వానికి ఇటు పాలకులకు వివరించే ప్రయత్నం చేస్తుంది. అనంతపురం నగరంలోని ఓ పోలీస్ స్టేషన్లో ఉన్న ఓ ఉద్యోగి తన తల్లికి ఆరోగ్య భద్రత ఉందని సంబంధిత హాస్పిటల్ కి వెళ్తే ఇది చెల్లదని ఆరోగ్యశ్రీ ఉంటే ఇవ్వాలని లేకపోతే ప్రైవేట్ మెడికల్ ఇన్సూరెన్స్ ఏదైనా ఉంటే అది చూపించాలని చెప్పడంతో నివ్వెర పోయారు.
చేసేదేమి లేక బెంగళూరు వెళ్లి ఆసుపత్రిలో చూపించుకున్నారు. ఏదైనా ప్రధానంగా ఆరోగ్య సమస్యలు వస్తే ఆరోగ్య భద్రత స్కీం తమకు న్యాయం జరగడంలేదని పోలీసులు వాపోతున్నారు. అనంతపురం నగరంలో అన్ని పోలీస్స్టేషన్లో,ఉన్న పోలీసులు ఆరోగ్య భద్రత వర్తించడం లేదని సగం మందికిపైగా పేషెంట్లు ఉన్నట్లు విస్తు పోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. ఆరోగ్య సమస్య వస్తే ఆరోగ్య సమస్యను అధికమించడానికి, తీవ్ర స్థాయిలో ఇబ్బందులు పడాల్సి వస్తుందని నేటి దినపత్రిక సూర్య మేజర్ న్యూస్ తో పోలీసులు వాపోయారు. ఉన్నతాధికారులను సంప్రదిస్తే ఇది మా చేతుల్లో లేదని అడిషనల్ డీజీ ఆధ్వర్యంలో ఆరోగ్య భద్రత స్కీమ్ ఉంటుందని పూర్తిస్థాయిలో న్యాయం జరగాలంటే అక్కడ నుంచి రావాలని తామేమి చేయలేమని ఉన్నతాధికారులు చెబుతున్నారని పోలీసులు వాపోతున్నారు. 60 సంవత్సరాలు వయసులో రిటైర్మెంట్ కావాల్సిందిగా రెండు సంవత్సరాలు పొడిగించగా పూర్తిస్థాయిలో ఆరోగ్యం క్షీణించి పోతున్నాయి,అని, విధులు మాత్రం ఖచ్చితంగా నిర్వహించాలని లేకపోతే ఉన్నతాధికారులు ఒప్పుకోవడం లేదని పోలీసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరోగ్య సమస్యలతోనే బందోబస్తుకు వెళ్తున్నామని రాష్ట్ర వ్యాప్తంగా పోలీసుల కొరత ఉందని కొత్త పోలీసులు రిక్రూట్మెంట్ అయ్యేంతవరకు ఈ బాధలు, తప్పవని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అహర్నిశలు రాత్రింబవళ్లు రెండు షిఫ్టుల ఉద్యోగంతో పనిచేసి ఆరోగ్య సమస్యలు వస్తే ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడం చాలా దారుణమని పోలీసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాము క్రమశిక్షణ ఉద్యోగం చేస్తున్నామని బయటకు చెప్పకూడదని కన్నీటి పర్యంతమవుతున్నారు. ఇలా ఒక పోలీస్ శాఖలోనే కాకుండా అన్ని విభాగాల్లోని ఉద్యోగులు విశ్రాంత ఉద్యోగుల పరిస్థితి అదేవిధంగా తయారైంది. ఇప్పటికైనా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి, హెూం మంత్రి స్పందించి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పోలీసులతో పాటు అన్ని శాఖల ఉద్యోగుల ఆరోగ్య భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



నేడు ఢిల్లీలో కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కే. రామ్మోహన్ నాయుడు కుమారుడు బారసాల వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించి, కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపిన రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

# భవిష్యత్ ఉన్న యువ నాయకుడు

## శివనాగ మల్లేశ్వరరావు జన్మదినోత్సవ వేడుకల్లో తెదేపా జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి




**సత్తెనపల్లి ,మేజర్ న్యూస్ :** రాజకీయంగా మంచి భవిష్యత్తు ఉన్న యువ నాయకుడు మన్నెం శివ నాగ మల్లేశ్వర రావు అని తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు , మాజీ శాసనసభ్యులు కొమ్మలపాటి శ్రీధర్ అన్నారు. ఆదివారం ఆయన పట్టణంలోని తెదేపా కార్యాలయంలో జరిగిన మన్నెం జన్మదిన వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆయనతోపాటు పార్టీ నాయకులు, డిఎన్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు దరువు నాగేశ్వరరావు, ఇతర ముఖ్య నేతలు ఉన్నారు. ఈ సందర్భంగా కొమ్మాలపాటి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తను గుర్తిస్తుందని, తగిన రీతిలో గౌరవిస్తుందన్నారు. యువత కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలలోకి విస్తృతంగా తీసుకువెళ్లాల్సిన అవసరత ఉందన్నారు. కార్యక్రమంలో ముందుగా కేక్ కట్ చేసి మల్లికి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్యకర్తలు భారీ స్థాయిలో పాల్గొని ఆయన ను సన్మానించి, పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు కార్యకర్తలు, శ్రేణులు తదితరులు ఉన్నారు.

# ఆగ్నేయ బంగాళాఖాతంలో తీవ్రవాయుగుండం కేంద్రీకృతం

**ప్రఖర్ జైన్, ఎండీ,**
**విపత్తుల నిర్వహణ సంస్థ**

**గుంటూరు మేజర్ న్యూస్:** ఆగ్నేయ బంగాళాఖాతంలో తీవ్రవాయుగుండం కేంద్రీకృతం. గడిచిన 6 గంటల్లో గంటకు 6 కి.మీ వేగంతో కదిలిన వాయుగుండం. రాబోయే 24 గంటల్లో తుపానుగా బలపడే అవకాశం. మంగళవారం ఉదయానికి తీవ్ర తుపానుగా మారే అవకాశం. ప్రస్తుతానికి పోర్ట్ బ్లెయిర్ కి 620 కి.మీ, చెన్నైకి 780 కి.మీ, విశాఖపట్నంకి 830 కి.మీ, కాకినాడకి 830 కి.మీ, గోపాల్పూర్ కి 930 కి.మీ. దూరంలో కేంద్రీకృతం. మంగళవారం రాత్రి తీరం దాటే అవకాశం. కాకినాడ సమీపంలో తీరాన్ని దాటే అవకాశం రేపు, ఎల్లుండి కోస్తాంధ్రలో భారీ నుండి అతిభారీ వర్షాలు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ప్రఖర్ జైన్, ఎండీ, విపత్తుల నిర్వహణ సంస్థ.




# నేడు పాఠశాలలకు, జూనియర్ కళాశాలకు సెలవు

**జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా**




**నెల్లూరు:** బంగాళాఖాతంలో ఏర్పడుతున్న 'మోంతా' తుఫాను నేపథ్యంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున నెల్లూరు జిల్లా లో ఈ నెల 27న (సోమవారం) అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలలు, అంగన్వాడీ పాఠశాలలకు, అలాగే అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, జూనియర్ కళాశాలకు సెలవు ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉత్తర్వులను అన్ని రకాల పాఠశాలలు, జూనియర్ కళాశాలల యాజమాన్యాలు విధిగా అమలుచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి

## నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి హైమారావు



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం దీనిపై స్పందించి వెంటనే సుప్రీంకోర్టులో రిట్ పిటీషన్ వేయాలని కోరుతూ గుంటూరు కృష్ణా జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి నోబుల్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు ఆదివారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి హైమారావు మాట్లాడుతూ టెట్ పై ఉపాధ్యాయుల్లో భయాందోళనలు నెలకొన్నాయని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి సుప్రీంకోర్టులో రిట్ పిటీషన్ వేయాలని, కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి అవసరమైతే చట్ట సవరణ చేయాలని కోరారు. గుంటూరు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి సాయి విశ్వనాథ్, ఎన్ భాస్కరరావు మాట్లాడుతూ అత్యవసరమైతే ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా సంవత్సరానికి మూడుసార్లు వారి సబ్జెక్టుల్లో మాత్రమే 40 శాతం మార్కులకు ఉత్తీర్ణత సాధించేలా టెట్ నిర్వహించాలని కోరారు. దీనికి ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ స్పందిస్తూ ఉపాధ్యాయులు టెట్ విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఈ విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకువెళతానని,ఈ విషయంలో ప్రభుత్వం ఉపాధ్యాయ పక్షాన నిలుస్తుంది టెట్ విషయంలో అనుకూలమైన నిర్ణయం తీసుకుంటుంది అని ఉపాధ్యాయులకు మేలు కలిగేలా రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో నోబుల్ టీచర్స్ గుంటూరు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు పి లలిత బాబు, ఉపాధ్యక్షులు ఏ వి కృష్ణారావు, పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కూరపాటి రాజా, గుంటూరు నగర అధ్యక్షులు కె.వి రాఘవులు, ప్రధాన కార్యదర్శి టి శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు కే వేణుగోపాల్, ఉపాధ్యక్షులు టి.రవి తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల కోసమే వైద్య శిబిరం బీజేపీ జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** శంకర్ కంటి ఆసుపత్రి వారు ఇచ్చిన ప్రోత్సాహంతో ఈ ఏరియా లో ఆదివారం ఈ కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసుకోవడం జరిగిందని బీజేపీ జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతి రావు పేర్కొన్నారు. పేద ప్రజల కోసమే ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ ఈ కంటికి సంబంధించిన పరీక్షలను చూపించుకొని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా విచ్చేసి వైద్య శిబిరం లో పాల్గొన్న పేషంట్ల తో మాట్లాడారు. శంకర్ కంటి ఆసుపత్రి, భారతీయ జనతా పార్టీ సంయుక్తంగా గుంటూరు తూర్పు అసెంబ్లీ 55 వ డివిజన్ లోని వెంగయ్య నగర్ 4 వ లైన్ లో బీజేపీ నాయకులు గట్టుపల్లి అబ్రహం ఆధ్వర్యంలో సుమారు 200 మంది పైగా ఉచిత మెగా కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ వైద్య శిబిరంలో విద్యార్థులు, మహిళలు, వృద్ధులు, ఎక్కువ మంది కంటి వైద్య పరీక్షలు చూపించుకోవడం జరిగింది. మీరు ఆసుపత్రికి వెళ్లి ప్రత్యేకించి ఈ వైద్య పరీక్షలు చేపించుకోవాలంటే ఎక్కువ ఖర్చుతో పాటు ఎక్కువ సమయం కూడా అవుతుందన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో ఉచితంగా వైద్యం చేపించుకున్నట్లైతే మీకు మీ కుటుబానికి ఎంతో మేలు జరుగుతుంది అన్నారు. పౌష్టికాహార లోపాల వల్ల మనందరికీ ఈ కంటి సమస్యలు వస్తున్నాయని వివరించారు. ఈ రోజుల్లో చిన్న పిల్లల దగ్గర నుంచి పెద్దవారు దాకా అందరికి కంటి సమస్యలు వచ్చి కళ్ళజోళ్ళు పెట్టుకుంటున్నారని ఈ స్మార్ట్ ఫోన్ మాయలో పడి తల్లిదండ్రులు పిల్లలకి ఈ స్మార్ట్ ఫోన్స్ ఇవ్వటం వల్ల ఆ ప్రభావం కంటిమీద చూపిస్తుందని తద్వారా చూపు మందగిస్తుందని అన్నారు. అందుకని తల్లిదండ్రులు పిల్లలకు సెల్ ఫోన్ ల నుంచి దూరంగా ఉంచటం వల్ల కంటి చూపు తగ్గకుండా ఉంటుందని అలాగే చిన్నప్పటి నుంచే పౌష్టికాహార సంబంధించిన నాణ్యమైన తిండిని ఇవ్వటం వల్ల ఆరోగ్య సమస్యల నుంచి దూరంగా ఉండవచ్చు అని అన్నారు.ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు తంగా లక్ష్మణ్ రావు, మండల నాయకులు రావుల రాజశేఖర్, గణ పదర, నాగయ్య,ర్.కుమార్ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి చరక కుమార్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు బజరంగ్ రామకృష్ణ, తోట శ్రీనువాస్, ఎం ఆర్ పి ఎస్, ఎం ఎస్పీ గుంటూరు నగర అధ్యక్షులు దావులూరు కుమార్ మాదిగ, శంకర్ కంటి హాస్పిటల్ రవి కాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతోనే పౌష్టికాహారం

## కొల్లిపరలో జిఐఎస్టీ ప్రతినిధుల బృంద సందర్శన



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సహకారంతో రైతు సాధికార సంస్థ అమలు చేస్తోన్న ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాల పురోగతిని పరిశీలించడానికి జిఐఎస్టీ సంస్థ ఛైర్‌పర్సన్ ఆండ్రే హాఫ్‌మాన్ సీఈఓ పవన్ సుఖ్‌దేవ్ ఆదివారం గుంటూరు జిల్లా కొల్లిపర మండలం దావులూరు పాలెం గ్రామాన్ని సందర్శించారు.ఈ సందర్శనలో రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పండించిన ఆహార ఉత్పత్తులు పౌష్టికతతో నిండి ఉంటాయని, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడంలో ఇలాంటి ఆహారపు అలవాట్లు కీలకమని వివరించారు.బృంద సభ్యులు గ్రామంలోని మహిళా సంఘ సభ్యులు ఏర్పాటు చేసిన ఏటీఎం, సూర్య మండలాలను పరిశీలించారు. ఈ గ్రామంలో పండించే ఆకుకూరలు, కూరగాయలు గర్భిణీ స్త్రీలు, కిశోర బాలికలకు రోజువారీ పౌష్టికాహారంగా అందుతాయని వారికి వివరించారు. కుటుంబ వినియోగానికి అవసరమైన ఉత్పత్తులను ఉపయోగించుకుని, మిగతా ఆకుకూరలు మరియు కూరగాయలను అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, ప్రతీ సోమవారం ప్రభుత్వ కార్యాలయాల సమీపంలో ఏర్పాటు చేసే ప్రత్యేక విక్రయ కేంద్రాల ద్వారా సరఫరా చేస్తున్నట్లు మహిళా సంఘ సభ్యులు తెలిపారు. దీనివల్ల ప్రతి కుటుంబం ప్రతినెల రూ.3000 నుండి రూ.4000 వరకు ఆదాయం పొందుతున్నట్లు వారు బృందానికి వివరించారు.ఇక గ్రామ మహిళలు ఫుడ్ బాస్కెట్ ప్రదర్శన స్టాల్ ఏర్పాటు చేసి, గర్భిణీ స్త్రీలు, కిశోర బాలికలకు అందించే చిరుధాన్యాలతో తయారు చేసిన పౌష్టిక పదార్థాలను బృంద సభ్యులకు చూపించారు. ఈ సందర్భంగా జిఐఎస్టీ బృందం పాఠశాలలోని విద్యార్థులతో మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ ఆహార ఉత్పత్తుల గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నీరజ, అకాడమీ అడ్వైజర్ చంద్రశేఖర్, థిమాటిక్ లీడ్స్ లక్ష్మీదుర్గ,వాణిశ్రీ, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ రాజకుమారి తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ సభ్యత్వాలు పెంచాలి

## పీఎంజేఫ్ లయన్ ఆర్ లక్ష్మీనారాయణ



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** ఆర్ సి, జెడ్ సీ లు, పిఎస్టిలు అందరూ సమిష్టిగా నూతన క్లబ్లు ఏర్పాటుకు, ఉన్నటువంటి క్లబ్బుల సభ్యత్వాన్ని పెంచేందుకు తమ వంతు కృషి చేయవలసినదిగా ఫస్ట్ డిస్ట్రిక్ట్ వైస్ చైర్మన్ పీఎంజేఫ్ లయన్ ఆర్ లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. లయన్స్ ఇంటర్నేషనల్ అనుబంధ పల్నాడు రీజియన్-వి గెట్ టుగెదర్ రీజియన్ పరిధిలోని జోన్ 9, 10, 11 ల అడ్వైజరి మీటింగ్ ఆదివారం పట్టణంలోని వేద జూనియర్ కాలేజ్ ప్రాంగణంలో జరిగినది. లయన్స్ క్లబ్ ఆఫ్ సత్తెనపల్లి టౌన్ అధ్యక్షులు లయన్ బండ్లమూడి వీరాంజనేయులు ఆతిథ్యంలో రీజియన్ చైర్మన్ లయన్ తోట చిన్న సాంబశివయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఫస్ట్ డిస్ట్రిక్ట్ వైస్ చైర్మన్ పీఎంజేఫ్ లయన్ ఆర్ లక్ష్మీనారాయణ విచ్చేసి కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధాన ప్రసంగం చేసియున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ . అలాగే లయన్స్ అంటే సేవకు ప్రతిరూపంగా సమాజం అనాదిగా గుర్తిస్తుంది, గౌరవిస్తుంది. కనుక ప్రతి ఒక్క సభ్యుడు సేవా కార్యక్రమాల మీద శ్రద్ధతో పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రీజియన్ పరిధిలోని జోన్9 చైర్మన్ లయన్ మద్ది సుధాకర్, జోన్ 10 చైర్మన్ లయన్ టంగుటూరి వెంకట సతీష్ కుమార్, జోన్ 11 చైర్మన్ లయన్ ఆలపర్తి శ్రీనివాసరావు లు పాల్గొని ప్రసంగిస్తూ వారి వారి పరిధిలోని క్లబ్ల పనితీరు మరియు స్థితిగతులపై వివరణ ఇచ్చారు. వివరణ అనంతరం రీజియన్ చైర్మన్ లయన్ తోట చిన్న సాంబశివయ్య, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఫర్ రీజియన్ చైర్మన్ లయన్ కంబాల వెంకటేశ్వరరావు, ఫస్ట్ డిస్ట్రిక్ట్ వైస్ చైర్మన్ లయన్ ఆర్ లక్ష్మీనారాయణ లు కొన్ని సూచనలు చేశారు. ఈ సందర్భంగా రీజియన్ సెక్రటరీగా నూతనంగా ఎన్నుకోబడిన లయన్ తవిటి భావనారాయణకు సభ్యులందరూ తమ అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో రీజియన్ పరిధిలోని వివిధ క్లబ్లకు సంబంధించిన వివిధ హోదాలలో పనిచేస్తున్న మరియు సాధారణ లయన్ మిత్రులందరూ పాల్గొన్నారు.

# అమెరికా వాణిజ్య యుద్ధం స్వతంత్ర విదేశాంగ విధానాన్ని తూట్లు పొడుస్తుంది



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** అమెరికా ఆదిపత్య ధోరణిని వ్యతిరేకించాలని ఆదివారం పాత గుంటూరు బి.ఆర్ స్టేడియంలో పాత గుంటూరు సిపిఎం శాఖ ఆధ్వర్యంలో కరపత్రాల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ఎల్.అరుణ మాట్లాడుతూ డోనాల్డ్ ట్రంప్ ప్రారంభించిన వాణిజ్య యుద్ధం వల్ల అనేక దేశాలపై తీవ్ర ప్రభావం పడిందని ముఖ్యంగా వ్యవసాయ, పారిశ్రామిక, సేవా రంగాలపై దీని ప్రభావం ఎంతో పడిందని మన దేశ సార్వభౌమత్వానికి స్వతంత్ర విదేశాంగ విధానానికి తూట్లు పొడుస్తుందని అన్నారు. దిగుమతి సుంకాలు విధించి మన దేశంపై దిగుమతి సుంకాలు, విధించడం వల్ల టెక్స్టైల్, దుస్తులు, రొయ్యలు ,చేపలు అన్నిటిపై తీవ్ర ప్రభావం మన రాష్ట్రం పై పడితీవ్రంగా నష్టపోయిందని ట్రంప్ అక్రమ వలసదారుల పేర్లతో భారతీయులను సంకెళ్లు వేసి పంపితే టిడిపి కూటమి ప్రభుత్వ0, వైసీపీ ప్రభుత్వం మౌనంగా ఉండి ఏమీ అనలేక పోయిందని భారతీయులు అభద్రతతో అమెరికాలో బతుకుతున్నారని అన్నారు. మన దేశ ప్రజల ప్రయోజనాలను కాపాడాలని అందుకోసం అందరం ఒకటే ప్రభుత్వాల మీద ఒత్తిడి పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాత గుంటూరు శాఖ సభ్యులు టి. శ్రీనివాస్, కే. గంగాధర్ రావు, జె. నాంచారయ్య, ఎస్ కె. సైదా బాషా, నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మోదీ-ఆదాని కుంభకోణం బట్టబయలు

## జంగాల అజయ్ కుమార్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు




**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** దేశంలో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ మిత్రులను ప్రోత్సహిస్తూ ప్రజల ఆస్తులను, పొదుపు సొమ్మును బహూకరిస్తోందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జంగాల అజయ్‌కుమార్ తీవ్రంగా విమర్శించారు. ఆదివారం కొత్తపేటలోని మల్లయ్య లింగం భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలు కష్టపడి పొదుపుగా పెట్టిన ఎల్ఐసీ సొమ్మును కార్పొరేట్ శక్తులకు, ముఖ్యంగా మోదీ మిత్రుడు గౌతమ్ ఆదానికి అప్పగించే విధానాన్ని అమెరికా పత్రిక వాషింగ్టన్ పోస్ట్ బట్టబయలు చేసిందని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి చర్యలు ప్రజల నమ్మకాన్ని ద్రోహంగా మార్చడమే కాకుండా, దేశ ఆర్థిక వ్యవస్థను కొద్దిమంది మిత్ర వ్యాపారుల చెరలోకి నెడుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జంగాల అజయ్‌కుమార్ మాట్లాడుతూ "ప్రజల కష్టార్జిత పొదుపులు కార్పొరేట్ కంపెనీల కఫాల్లోకి వెళ్లేలా చేసే ఈ దుష్ప్రవర్తన ప్రజాస్వామ్యానికి ముప్పు. ప్రభుత్వ ఆర్థిక విధానాలు ప్రజల సంక్షేమం కంటే కొద్దిమంది లాభాలకే దారితీస్తున్నాయి" అని పేర్కొన్నారు.ఈ దుర్మార్గ పాలనపై ప్రజలు, ఉద్యోగులు మెలకువ పొంది తిరగబడే రోజులు దూరంలో లేవని హెచ్చరించారు. మోదీ ప్రభుత్వంపై దేశవ్యాప్తంగా నిరసనల అలలు ఉప్పొంగే రోజులు సమీపిస్తున్నాయని అజయ్‌కుమార్ స్పష్టం చేశారు.

# నాగులపాడులో కోటి సంతకాల సేకరణ



**ప్రత్తిపాడు:మేజర్ న్యూస్ :** ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా మరియు ప్రజల వైద్య ఆరోగ్య భద్రత కోసం నాగులపాడు గ్రామం లో కోటి సంతకాల కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం రాత్రి పెదనంది పాడు మండలం లోని నాగులాపడు గ్రామం కోటి సంతకాల కార్యక్రమం లో గ్రామస్తులు స్వచ్ఛందంగా పాల్గొని సంతకాలు చేసారని వైసీపీ మండల కన్వీన ర్ షేక్ ఖాసీం పీరా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశేష స్పందన వచ్చింది. పేదలకు ఉచిత వైద్యం అందించాలని మాజీ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ ఆశయాల మేరకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలను శంకుస్థాపన చేసి పనులు ప్రారంభిస్తే అధికారంలోకివచ్చిన కూటమి ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేయడమే కాకుండా నిర్మించిన ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రైవేటీకరణ చేసి ప్రజలపై పెనుబారం మోయాలని చూస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో ఈ కార్యక్రమంలో పెదనందిపాడు మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు తమలపాకుల సోమయ్య, సొసైటీ మాజీ అధ్యక్షులు దివ్వి నాగయ్య, కొండా కృష్ణారెడ్డి, ఉప సర్పంచ్ దివ్వి రాంబాబు వైఎస్ఆర్ సీపీ నాయకులు గొట్టిముక్కల వెంకట సుబ్బారావు, బండి ప్రసాద్, బండి కిషోర్, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు వెల్దుర్తికి సీఎం చంద్రబాబు, లోకేష్ రాక..!



**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో సోమవారం అంగరంగ వైభవంగా జరగనున్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తనయుడు గౌతమ్ రెడ్డి వివాహ రిసెప్షన్ వేడుకల్లో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ లు ముఖ్య అతిథులుగా హాజరుకాను న్నారు. ఈ సందర్భంగా స్థానిక టీటీడీ కళ్యాణ మండపం ఎదురు దాదాపు 10 ఎకరాల్లో పార్టీ శ్రేణులు, అధికారులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. హెలిప్యాడ్, రిసెప్షన్ స్టేజ్,ఫుడ్ కౌంటర్ వంటి పలు ముందస్తు ఏర్పాట్లను ఎమ్మెల్యే జూలకంటి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మద్దిగపు చిన వెంకటరామిరెడ్డి, కజ్జం సైదయ్య, జూలకంటి చిరంజీవి రెడ్డి, వెంకటరెడ్డి, యువ నాయకులు అక్కిరెడ్డి, పాపిరెడ్డి, కేశిరెడ్డి హనిమిరెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మొంథా తుపాను నేపథ్యంలో ప్రాణ, ఆస్తి నష్టం లేకుండా చూడాలి : ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** మొంథా తుపాను తీవ్రస్థాయిలో ఉంటుందనే వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సూచించారు. ఆదివారం నియోజకవర్గంలోని రెవెన్యూ, ఆర్ డబ్ల్యూఎస్, ఇరిగేషన్, వ్యవసాయ అధికారులతో చరవాణి ద్వారా సమీక్ష నిర్వహించారు. ప్రమాదాలను ముందస్తుగా అంచనా వేసి ప్రాణ, ఆస్తి నష్టం లేకుండా చూడాలన్నారు. అధికారులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పని చేయాలన్నారు. తుఫాన్ ప్రభావం తగ్గే వరకు స్థానిక నాయకుల సహకారంతో సహాయ కార్యక్రమాలను చేపట్టాలన్నారు.లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంతో పాటు అవసరమైన సౌకర్యాలను కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## పెదనందిపాడు లో గుంటల పడ్డ రోడ్డు బాగు చేయిస్తున్న అధికారులు



**ప్రత్తిపాడు మేజర్ న్యూస్ :** పెదనందిపాడు గ్రామస్తులు, వాహన చోదకులు పెదనందిపాడులో గుంటూరు పర్చూరు రోడ్డుకు పడ్డ గుంటలు బాగుచేయాలని పి జి ఆర్ ఎస్ లో పెట్టిన పిటిషన్ పై స్పందించిన అధికారులు ఆదివారం ఉదయం నుండి రోడ్డు బాగు చేసే కార్యక్రమం చేపట్టడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తంచేస్తున్నారు. రోడ్లు రహదారులు భవనాల శాఖ ఏ ఈ ఈ. సాయి కృష్ణ ఆదేశాల మేరకు అత్యవసర నిధులనుండి రోడ్డు మరమ్మతులు ప్రారంభించినట్లు వర్క్ ఇన్స్పెక్టర్ నరసింహారావు. వర్క్ చార్టర్ రత్న కాంట్రాక్టర్ మధు లు తెలిపారు.

## త్రీ టౌన్ పరిధిలో వాహనాల తనిఖీ



**తెనాలి, మేజర్ న్యూస్ :** వాహనదారులు మిబంధనల మేరకు వ్యవహరించామని తే టౌన్ సీఐ సాంబశివరావు పేర్కొన్నారు. త్రీ టౌన్ పరిధిలో ఆదివారం రాత్రి వాహనాల తనిఖీ నిర్వహించారు. వాహనాలకు సంబంధించిన పత్రాలను ఆయన పరిశీలించారు. వాహనాలకు సరైన గుర్తింపు పత్రాలు లేకపోత చట్టపరమైన చర్యలు తప్పదని హెచ్చరించారు. మైనర్లకు తల్లితండ్రులు వాహనాలు ఇవ్వరాదని సూచించారు. ద్విచక్రవాహనంపై ముగ్గురు ప్రయాణించరాదని సూచించారు. ఆయన వెంట ఎస్ఐ కరీముల్లా, సిబ్బంది ఉన్నారు.

# నరసరావుపేటలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆదివారం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కూటమి నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా మొత్తం 14 మంది లబ్ధిదారులకు రూ. 8,16,014 మొత్తం విలువైన చెక్కులు అందజేయబడ్డాయి. పంపిణీ చేయబడిన చెక్కుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి 1. ఉమ్మారెడ్డి కోటిరెడ్డి (మరణించినవారు)/శివ నరసింహారెడ్డి, ఉప్పలపాడు – రూ. 1,26,163 (చెక్ నం: 509160)2 తడపనేని శివ కుమారి, కార్లకుంట – రూ. 55,000 (చెక్ నం: 509159)3. అకుల భార్గవ్, నరసరావుపేట – రూ. 40,541 (చెక్ నం:509158)4. తిరుమల్లపూడి శివరామమ్మ, నరసరావుపేట – రూ. 47,292 (చెక్ నం: 509157)5. దేవరపల్లి శివ వెంకట రెడ్డి, మెరికపూడి – రూ. 76,916 (చెక్ నం: 509156)6. కోర్నేపాటి నాగభూషణం, నరసరావుపేట – రూ. 20,000 (చెక్ నం: 509155)7. షేక్ మౌలాలి, రొంపిచర్ల – రూ. 40,000 (చెక్ నం: 509154)8. తంగేడుపల్లి అజయ్ కుమార్, నరసరావుపేట – రూ. 30,000 (చెక్ నం: 509153)9. యనమంద్ర శ్రీనివాసరావు, నరసరావుపేట – రూ. 50,250 (చెక్ నం: 509152)10. పొట్టిమూర్తి పూర్ణ చంద్రరావు (మరణించినవారు)/భారతి, నరసరావుపేట – రూ. 75,300 (చెక్ నం: 509151)11. పిట్టముద్దు రామాంజనేయులు, తురుమెళ్ల – రూ. 53,734 (చెక్ నం: 509150) 12. మువ్వా హైమవతి, ఇస్సాపాలెం – రూ. 80,000 (చెక్ నం: 509149) 13. లింగ చిన్నమ్మ, విప్పర్ల – రూ. 53,900 (చెక్ నం: 509148). 14. బత్తుల శివ శంకర్, రొంపిచర్ల – రూ. 66,918 (చెక్ నం: 509147). ఈ కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలోని అవసరమైన వారికి ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు ఈ సందర్భంగా లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు మరియు ప్రభుత్వం అందిస్తున్న సహాయ నిధి ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

## సమాజానికి వెలుగునిచ్చేది ఉపాధ్యాయులు

### ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ పి.ప్రసూన




**సత్తెనపల్లి, మేజర్‌న్యూస్ :** ప్రపంచానికి వెలుగునిచ్చేది సూర్యుడు అయితే సమాజానికి వెలుగునిచ్చేది ఉపాధ్యాయులని ఉమ్మడి గుంటూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ పి ప్రసూన అన్నారు. ఆదివారం పట్టణం లోని టీచర్ మస్తాన్ ఐటిఐ కాలేజీ నందు హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలోని ఉత్తమ గురువులను సన్మానించి విద్య అందించడం ద్వారా వారు సమాజానికి చేస్తున్న సేవలను కీర్తించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పి ప్రసూన మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించుకోవడం మన బాధ్యతన్నారు. సత్తనపల్లి ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి మనిషి సన్మార్గంలో నడవడానికి మూల కారణం ముఖ్య కారణం మనకు అక్షరాలు నేర్పించిన చదువు చెప్పిన గురువులు అంతటి



మహత్తరమైన శక్తి ఒక ఉపాధ్యాయులకే ఉందని అన్నారు. మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఒక వ్యక్తి కీర్తింపబడుతున్నాడు అన్న గౌరవించబడుతున్నాడు అన్న దాని వెనుక ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ఉందని అన్నారు. కార్యక్రమానికి ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారుగా 36 మంది ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను శాల్వా మెమొంటో తో సన్మానించడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో స్కాలర్స్ ఆర్‌ఆర్బీ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ ఇమ్మానియేల్, కిమ్స్ డాక్టర్ నాగ ప్రత్యూష, హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కంచర్ల బుల్లిబాబు ఎక్సైజ్ ఎస్సై నాగలక్ష్మి టీచర్ మస్తాన్ ఐటిఐ కాలేజీ ప్రిన్సిపల్ రమేషు అవార్డు గ్రహీతలు తదితరులు పాల్గొన్నారు.

## మా రాజీనామాను ఆమోదించండి

### మాజీ మంత్రి ని కలిసి రాజీనామా పత్రాలు అందించిన ప్రత్తిపాడు వైసీపీ నాయకులు



**ప్రత్తిపాడు మేజర్ న్యూస్ :** ప్రత్తిపాడు నియోజకవర్గ కేంద్రం లో ప్రత్తిపాడు వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ జడ్.సి.టి.సి. విప్పాల కృష్ణారెడ్డి మరియు వారితో పాటు ఎంపీటీసీలు ఆరుగురు మరియు వివిధ పార్టీ పదవులకు ఆదివారం రాజీనామా చేసి జిల్లా పార్టీ అధ్యక్షుడు అంబటి రాంబాబు కి అందజేశారు. వారు రాజీనామా చేస్తూ కారణంగా గతం లో జరిగిన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల సమయంలోఇచ్చిన మాట ప్రకారం సంవత్సరం లో ఎం.పి.పి. ఎన్నిక ఒప్పందం పార్టీ పెద్దల ఆదేశాల మేరకు నా సమక్షంలో ఒప్పందం జరిగినదని, ఆసమయంలో మొదటి రెండున్నర సంవత్సరములు దాసరి అన్నమ్మ తరువాత రెండున్నర సంవత్సరములు బూసి సువారత్తమ్మ అని అగ్రిమెంట్ వ్రాసుకోవటం జరిగిన దని, కాని దాసరి అన్నమ్మ ఒప్పందం ప్రకారం తప్పుకోకపోవటం వల న ప్రత్తి పాడు నియోజకవర్గ ఇంచార్జి శ్రీ బలసాని కిరణ్ కుమార్ దృష్టికి తీసు కోని పోవటం జరిగినదని కానీ ఫలితం లేదని చెప్పారు. వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ పదవులకు రాజీనామా చేస్తున్న వారిలో ప్రత్తిపాడు ఆరుగురు ఎంపీటీ సీలు బి.సువర్తమ్మ, ఎన్.స్వప్న, జీ.సాయి, వీ.మాణిక్యారావు, ఏం.సురే ష్ బాబు ఒక కో–ఆప్షన్ నెంబర్ షేక్.వసీం నియోజక వర్గ సోషల్ మీడియా కన్వీ నర్ వసిమల్ల సన్నీ, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి బాపతు వెంకటేశ్వర రెడ్డి, జిల్లా యాక్టివిస్ట్ కార్యదర్శి సి హెచ్ లక్షణ, కొత్త మల్లయ పాలెం వై.స ప్రసిడె ంట్ ఉస్తేపల్లి చైతన్య రెడ్డి, బూతు కమిటీ అధ్యక్షుడు ఉడుతురి ఓం ప్రకాష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## భక్తిశ్రద్ధల నడుమ నిదానంపాటిలో అమ్మవారి ఉత్సవం

### వైభవంగా పల్లకి సేవల్లో పాల్గొన్న భక్తులు



**దుర్గి మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా దుర్గి మండలంలోని శ్రీ నిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి ఆలయంలో భక్తి శ్రద్ధల నడుమ పల్లకి సేవలు వైభవంగా నిర్వహించారు. అమ్మవారిని పల్లకిలో అలంకరించి ఆలయ వీధుల్లో ఊరేగింపుగా తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా వీధులు భక్తుల జయ జయ ధ్వానాలతో మార్మోగాయి. మంగళ వాయిద్యాల నినాదాలతో, కోలాట నృత్యాలతో ఊరేగింపు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆలయ ధర్మకర్త శ్రీ యాగంటి వెంకటేశ్వర్లు, ప్రధాన అర్చకులు, మరియు ప్రాంతీయ భక్తులు ఈ పల్లకి సేవలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి అలంకరణ, దీపారాధన, హారతుల మధ్య ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఉత్సవాన్ని వీక్షించేందుకు పరిసర ప్రాంతాల నుండి కూడా అనేక మంది భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తుల భక్తి, ఉత్సాహం, భజనలతో నిదానంపాటి గ్రామం పండుగ వాతావరణంలో మునిగిపోయింది.

## సురక్ష యాప్ పై అవగాహన కార్యక్రమం

### ప్రభుత్వ చీఫ్ విప్ జివి



**వినుకొండ మేజర్ న్యూస్ :** వినుకొండ నియోజకవర్గం బొల్లాపల్లి మండల కేంద్రంలో అక్రమ, కల్తీ మద్యం వినియోగాన్ని అరికట్టేందుకు, ప్రజా భాగస్వామ్యాన్ని పెంచే లక్ష్యంతో 'ఏపీ ఎక్సైజ్ సురక్ష మొబైల్ యాప్'పై అవగాహన కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ జివి ఆంజనేయులు గారు పాల్గొన్నారు. బొల్లాపల్లి గ్రామంలో వైన్ షాప్ వద్ద ఈ కార్యక్రమం జరిగింది. చీఫ్ విప్ జీవీ గారు మాట్లాడుతూ, ప్రతి మద్యం సీసాపై ఉండే క్యూఆర్ కోడ్‌ను వినియోగదారులు తప్పనిసరిగా 'ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్'లో స్కాన్ చేసి, మద్యం నాణ్యతను తనిఖీ చేసుకోవాలని కోరారు. తద్వారా కల్తీ మద్యాన్ని గుర్తించడం, అక్రమ మద్యం అమ్మకాలను అరికట్టడం సాధ్యమవుతుందని తెలిపారు. కల్తీ మద్యం గురించి వినిపిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు కూటమి నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అధ్వానంగా అంగలకుదురు పల్లె అంగనవాడి స్కూల్ రోడ్డు

## కొద్దిపాటి వర్షానికి చెరువును తలపిస్తున్న వైనం - పట్టించుకోని అధికారులు



**తెనాలి, మేజర్ న్యూస్ :** తెనాలి పట్టణానికి సమీపంలో ఉన్న అంగలకుదురు గ్రామ పల్లెలోని అంగన్వాడీ స్కూల్ రోడ్డు అధ్వానంగా మారింది. కొద్దిపాటి వర్షానికి రోడ్డంతా జలమాయమై చెరువులు తలపిస్తుంది. రోడ్డు పూర్తిగా మట్టి రోడ్డు కావడంతో గుంతల మయమై స్థానిక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుపై నిలిచిన మోకాళ్ళ లోతు నీళ్ల లోనే రాకపోకలు సాగిస్తున్నారు. రోడ్డు మధ్యలో గుంతలు ఉండడంతో వాహనదారు లు వృద్ధులు చిన్నపిల్లలు పడిపోతున్నారు. రాత్రి సమయ ంలో ఈ రోడ్డు కుండా నడవాలంటే చాలా ఇబ్బందికరంగా ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో మిగిలిన రోడ్లన్నీ దాదాపుగా సిమెంట్ రోడ్లు వేశారని ఈ రోడ్డు మాత్రం పట్టించుకోకుండా వదిలేశారని ఆ ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. రోడ్డుపైన నీరు నిలబడి పోవడంతో ఆ ప్రాంతమంతా దుర్వాసన వెదజల్లుతుందని దానితోపాటు దోమలు విపరీతంగా పెరిగిపోయా యని, దోమల వలన తరచూ వ్యాధుల బారిన పడుతున్నామని వాపోతున్నారు. అయినా ఎవరూ పట్టించుకోవడంలేదని అంటున్నారు. ఈ ప్రాంతంలో కాలువలను కూడా శుభ్రం చేయకపోవడంతో కొన్ని సందర్భాలలో కాలువలో నీరు రోడ్డుపైకి చేరుతుందని ఆ మురుగునీటిలోనే రాకపోకలు సాగించాల్సిన అవస ్రం వస్తుందని చెబుతున్నారు. ఈ రోడ్డులో ఉన్న గుంటలను కనీసం పూడ్చడం లేదని అందువల్ల వర్షం వచ్చిన సమయంలో గుంటలు కనపడక అందులో పడిపోతున్నామని స్థానికులు అంటున్నారు. ప్రతిరోజు అంగన్వాడి పాఠశాలకు చిన్న పిల్లలు వారి తల్లిదండ్రులు వచ్చిపోతుంటారని రోడ్డు సరిగా లేకపోవ డంతో ఆ వర్షపు నీటిలోనే చిన్న పిల్లలను తీసుకువెళ్లాల్సి వస్తుందని దానితో పాటు పిల్లలు ఎక్కడ ఆ నీటిలో పడిపోతారేమో అనీ, చిన్నారుల తల్లిదండ్రులు భయాందోళనలకు గురవుతున్నారు. ఈ ప్రాంతంలో ఖాళీ స్థలాలు ఎక్కువగా ఉన్నాయని అందులో పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగి పాములు పురుగులు వస్తున్నాయని ఒకవైపు రోడ్డుపై నిలిచిన నీరు మరోవైపు పాములతో నానా అవ స్థలు పడుతున్నామని ఆ ప్రాంత ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కనీసం ఆ స్థల యజమానులకు నోటుసులు ఇవ్వటం గాని లేక పంచాయతీ వారైనా సరే ఆ స్థలాలను శుభ్రం చేయించడం లేదని అంటున్నారు. గ్రామంలో కుక్క లు, కోతుల బెడద ఎక్కువగా ఉందని ఈ సమస్యల పైన పంచా యతీ అధికా రులను కలిసి ఎన్ని సార్లు విన్నవించుకున్న తమ మొరను వినే నాధుడే కరువ య్యారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంతోకాలంగా అధికా రులు చుట్టూ తిరుగుతున్న ఈ రోడ్డుపై సవతి ప్రేమ చూపిస్తున్నారని ఆరోపిస్తు న్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ బజారులో కాలువలు రోడ్డు నిర్మాణం చేయాలని కాళీ స్థలాలను శుభ్రం చేయించాలని కుక్కలు కోతుల బెడద నుండి తమను తప్పించాలని దోమల నివారణకు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

### సరైన రోడ్డు లేక నాన్న అవస్థలు పడుతున్నాం..... కోటేశ్వరమ్మ



మా ఇళ్ళ ముందు సరైన రోడ్డు లేక నానా అవస్థలు పడుతున్నాం. ఎన్నో ఏళ్లుగా అధికా రుల చుట్టూ తిరుగుతున్న పట్టించు కునే వారే లేరు కొద్దిపాటి వర్షం వచ్చిన రోడ్ అంతా నిర్మించిపోతున్నాయి రాత్రి వేళలో మరింత ఇబ్బందికరంగా ఉంటుంది. దీని పై పంచాయతీ సెక్రటరీ వివరణ కోరగా నిధులు లేక రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపట్ట లేదు. గుంతలు పూడ్చడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

### పిల్లలు, వాహనదారులు పడిపోతున్నారు.......కృష్ణవేణి



రోడ్డంతా గుంతల మయంగా మారడంతో వాహనదారులు చిన్నపిల్లలు తరచూ పడిపోతున్నారు. ఇక్కడ అందరూ రోజువారి పనులు చేసుకునే వారే, పనులకు వెళ్లేందుకు ప్రధాన రోడ్డుకు వెళ్లాలంటే నీళ్లలో నుండే వెళ్లాల్సి వస్తుంది. అంగన్వాడి పాఠశాలకు వచ్చే పిల్లలు కూడా చాలా ఇబ్బంది పడుతున్నారు. అధికారులు మా మీద దయ దలచి చర్యలు తీసుకోవాలి.

# కపిలేశ్వర ఆలయంలో ముగిసిన శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారి హోమం



**తిరుపతి మేజర్ న్యూస్ :** తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో నెల రోజుల పాటు జరుగుతున్న హోమ మహోత్సవాల్లో భాగంగా ఆదివారం శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారి హోమం ఘనంగా ముగిసింది. ఇందులో భాగంగా యాగశాలలో ఉదయం 8 నుండి 11 గంటల వరకు పూజ, హోమం, మహా పూర్ణాహుతి, కలశ ఉద్వాసన, శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి మహాభిషేకం, కలశాభిషేకం, నివేదన, హారతి నిర్వహించారు. అక్టోబర్ 27న శ్రీ దక్షిణామూర్తి స్వామివారి హోమం. హోమ మహోత్సవాల్లో భాగంగా అక్టోబర్ 27వ తేదీ సోమవారం శ్రీ దక్షిణామూర్తి స్వామివారి హోమం జరుగనుంది. సాయంత్రం 5.30 గంటలకు శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామివారి దివ్యకల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహిస్తారు. గృహస్తులు రూ.500/- చెల్లించి ఒక రోజు హోమంలో పాల్గొనవచ్చు. గృహస్తులకు ఒక ఉత్తరీయం, ఒక రవికె, అన్నప్రసాదం అందజేస్తారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అదనపు ఈవో సిహెచ్. వెంకయ్య చౌదరి దంపతులు, ఆలయ డెప్యూటీ ఈవో శ్రీమతి నాగరత్న, సూపరింటెండెంట్ శ్రీ చంద్రశేఖర్, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులో పాల్గొన్నారు.

# మొంథా తుఫాను వలన నష్టం కలక్కుండా చూడండి : మేయర్ రవీంద్ర




**గుంటూరు మేజర్ న్యూస్ :** మొంథా తుఫానును గుంటూరు నగరంలో సమర్ధవంతంగా ఎదుర్కొని ఎక్కడా ప్రాణ, ఆస్తి నష్టం జరుగకుండా అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు సమిష్టిగా సిద్దంగా ఉండాలని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర కోరారు. ఆదివారం శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో మొంథా తుఫాన్ వలన ఇబ్బందులు కలగకుండా నగరంలో తీసుకోవలసిన ముందస్తు చర్యల పై కార్పొరేటర్లు, అధీకారులు, సచివాలయ కార్యదర్శులతో నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అత్యవసర అమావేశం నిర్వహించారు. హుద్ హుద్ వంటి ప్రమాదకర తుఫానులు వచ్చినప్పుడు సమర్ధవంతమైన నాయకత్వం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇబ్బంది లేకుండా సత్వర చర్యలు తీసుకున్నారని వారి నాయకత్వంలో ప్రస్తుత తుఫానును కూడా ఎదుర్కుందామన్నారు. కమిషనర్ మాట్లాడుతూ, మొంథా తుఫాన్ రానున్న మూడు రోజుల్లో తీవ్ర గాలులతో కూడిన భారి నుండి అతిభారీ వర్షాలు కురవనున్న నెపథ్యంలో, తుఫాన్ వలన నగరంలో ఆస్తి మరియు ప్రాణ నష్టం జరగకుండా ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. వార్డు సచివాలయం కేంద్రంగా వల్నరబుల్ ప్రాంతాలు, పాత భవనాలు, పురాతన చెట్లు, వంగిన విద్యుత్ స్తంబాలను గుర్తించడం, తుఫాన్ ప్రమాదం పై ప్రజలకు అవగాహన కలిగించడం చేయాలన్నారు. రెండు వార్డులకు ఒక ప్రత్యేక అధికారితో కూడిన సెంట్రల్ కమాండ్ కంట్రోల్ రూమ్ (0863-2345103, వాట్సప్ నెంబర్ 9849908391) నగర పాలక సంస్థ కాన్ఫరెన్సు హాల్ లో ఏర్పాటు చేశామని, క్షత్ర స్తాయిలో ఏ విపత్కర పరిస్థితిని గుర్తించినా వెంటనే కంట్రోల్ రూమ్ కి సమాచారం అందించాల న్నారు. గుంటూరు నగరంలో గత అనుభవాల దృష్ట్యా ప్రగతి నగర్, మురికిపేట, తుఫాన్ నగర్, మూడువంతేనలు, కంకగుంట ఆర్.యూ.బి, జియాఉద్దీన్ నగర్, యానాది కాలని, చంద్రబాబు నాయుడు కాలని, తారక రామా నగర్, ఏ.టి అగ్రహారం, జున్ను షాహీద్ నగర్ వంటి 12 ప్రాంతాలను సమస్యాత్మక ప్రాంతాలుగా గుర్తించామని, ఆయా ప్రాంతాల పై అధికారులు ప్రత్యేక ద్రుష్టి సారించాల న్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల యస్.ఓ.పి (స్టాండ ర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్) మేరకు తుఫాన్ ముందస్తు, తదుపరి చర్యలలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఎక్కడైనా అశ్రద్ధ వలన అవాంచనీయ సంఘ టనలు జరిగితే సంబధిత అధికరి మరియు కార్యదర్శులే బాధ్యతవహించాల న్నారు. ఏ.పి హజ్ కమిటీ చైర్మన్ షేక్ హసన్ బాషా మాట్లాడుతూ, విపత్తులను సమర్ధవంతంగా ఎదుర్కొనే నాయకుడుగా చంద్రబాబు నాయుడుకి పేరుందని, ఆయన నాయకత్వంలో తుఫాను ప్రభావం వలన ప్రజలు ఇబ్బందులు పడ కుండా అధికారులు చర్యలు తీసుకుంటారన్నారు. కోవిడ్ ను టీం వర్క్ తో ఎదుర్కొన్న విధంగా తుఫాన్ ను కూడా ఎదుర్కుందామన్నారు. సదరు సమావేశంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు బి. శ్రీనివాసరావు, టి. వెంకటకృష్ణయ్య, సిటీ ప్లానర్ రాంబాబు, ఇంచార్జ్ యస్. ఈ సుందర్రామి రెడ్డి, కార్పోరేటర్లు, అధికాలరు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# కూటమి పాలనలో మద్యం మాఫియా నడుస్తోంది

## పోలీస్ వ్యవస్థ దుర్వినియోగం



బిసివై అధినేత రామచంద్రయాదవ్

**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** కోర్టు అనుమతితో పర్యటన నిర్వహిస్తున్నా కూటమి ప్రభుత్వం అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నదని బీసీవై పార్టీ వ్యవస్థాపకులు రామచంద్ర పేర్కొన్నారు. సోమవారం రాజయ్యపేట మత్స్య కార్మికులకు అండగా పర్యటన నిర్వహించనున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో వైసిపి, టిడిపిలు కలిసికట్టుగా మద్యం మాఫియాను నడుపుతున్నాయని బిసివై పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్ ఆరోపించారు. మంగళగిరిలోని బిసివై పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ సాధారణంలో ఏదైనా రాష్ట్రం గురించి మాట్లాడాలంటే అభివృద్ధి, సంక్షేమం గురించి చర్చిస్తారని, కానీ ఆంధ్రప్రదేశ్ గురించి ఎక్కడికి వెళ్లినా నకిలీ మద్యం, మద్యం కుంభకోణాల గురించి మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం నకిలీ మద్యం ద్వారా ప్రజల జీవితాలతో ఆటలాడుకుంటోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మాటలు విన్న ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వంలో జరుగుతున్న అన్ని అంశాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. చంద్రబాబు మాటలకు, చేతలకు సంబంధం లేదని విమర్శించారు. అధికారంలోకి వచ్చాక డ్రగ్స్ అరికట్టామని చెబుతున్న చంద్రబాబు ఎన్నికల ముందు విశాఖలో డ్రగ్స్ కంటైనర్ పట్టుబడిందని నానా హడావుడి చేశారని గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చాక ఆ కంటైనర్ ఏమైందో కనీసం పట్టించుకోలేదని దానికి సమాధానం కూడా చెప్పలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గంజాయి విచ్చలవిడిగా దొరుకుతోందని, ఆయుర్వేదం చాక్లెట్ల రూపంలో అమ్ముతున్నా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాను పోలీసులు అధీనంలో ఉన్నపటికీ పోలీస్ స్టేషన్లు మీద దాడి చేసినట్లు మూడు స్టేషన్లలో లో ఒకే రోజు తప్పుడు కేసులు పెట్టారన్నారు. కేసులు పెట్టీ నన్ను బయటపెట్టలి అని చూస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రం లో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని, కూటమి ప్రభుత్వం పోలీస్ వ్యవస్థలను దుర్వినియోగం చేస్తుందన్నారు. తాను అన్నిటికి సిద్ధంగా ఉన్నానని, తప్పుడు కేసులుకు భయపడే ప్రసక్తే లేదని రామచంద్ర యాదవ్ స్పష్టం చేశారు.

# తిరుమలలో నిండు కుండలా జలాశయాలు



పాపవినాశనం డ్యామ్ వద్ద టీటీడీ చైర్మన్ బి.ఆర్.నాయుడు ప్రత్యేక పూజలు

**తిరుమల మేజర్ న్యూస్ :** గత కొన్ని రోజులుగా తిరుమలలో కురిసిన వర్షాలతో జలాశయాలు నిండు కుండను తలపిస్తున్నాయి. నీటి నిల్వాలు పూర్తిస్థాయికి చేరుకోవడంతో పాపవినాశనం డ్యామ్ వద్ద ఆదివారం టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు ప్రత్యేక పూజలు నిర్వహించి గంగ హారతి సమర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ మీడియాతో మాట్లాడుతూ తిరుమల లోని జలాశయాలు 95 శాతం నిండిపోవడం శుభ పరిణామం అని సంతోషం వ్యక్తం చేశారు. పాపవినాశనం, గోగర్భం డ్యామ్ లు పూర్తిగా నిండిపోవడంతో గేట్లు తెరిచి నీటిని దిగువకు విడుదల చేస్తున్నామన్నారు. భక్తుల అవసరం కోసం తిరుమలలో ప్రతిరోజూ 50 లక్షల గ్యాలన్ల నీరు అవసరమవుతుండగా తిరుపతిలోని కళ్యాణి డ్యామ్ నుండి 25 లక్షల గ్యాలన్లు, తిరుమలలోని డ్యామ్ ల నుండి 25 లక్షల గ్యాలెన్ల నీటిని వినియోగిస్తున్నామన్నారు. తిరుమలలో 250 రోజుల నీటి అవసరాలకు సరిపడే నీటి నిల్వాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. డ్యామ్ లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ నీటి అవసరాలను సక్రమంగా నిర్వహిస్తున్న ఇంజనీరింగ్ శాఖను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. అదేవిధంగా టీటీడీ చరిత్రలో రికార్డుస్థాయిలో మొదటిసారి ఈ ఏడాది భారీ విరాళాలు వచ్చాయని తెలిపారు. గడిచిన 11 నెలల కాలంలో టీటీడీ ట్రస్టులకు రూ.918 కోట్లు విరాళాలు అందినట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ సిఈ సత్య నారాయణ, ఈఈ లు సుబ్రహ్మణ్యం, శ్రీనివాసరావు, సుధాకర్, శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, వీజీవో సురేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.